మదరాసు, అక్టోబరు 30: కోయం బత్తూరుజిల్లా మిల్లు యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడిన పరస్పర వివాదమును పరిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీనామా ప్రయత్నం విఫలమైంది.

ఇవ్వాళ మధ్యాహ్నం సెక్రటేరి యట్ వద్ద మరల ప్రతిభేదయజమాన్య సంప్రదింపులు ప్రారంభమై సాయం త్రం 6 గంటలవరకు జరిగాయి. మిల్లు యజమానుల ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులేగాక యునియన్ కార్మిక మంత్రి, రాష్ట్ర కార్మికమంత్రి లేబరు కమిషనర్ చర్చలలో పాల్గొన్నారు.

వివాదాంశములను సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు విడివిడిగా యజ మానులు ప్రతినిధులతో, కార్మిక పలతో సంప్రదింపులు జరిగినా రాజీ కుదరలేదు. సమావేశా లు రాష్ట్ర కార్మికమంత్రి డా॥ కృష్ణారావుగారు రాజీనామా త్నం విఫలమైందని పత్రికా నిధులతో చెప్పారు.

స్టేజ్ కాంట్రాక్టేజ్ బిల్లు

మదరాసు, అక్టోబరు 30: సెలెక్టు కమిటీవారు మార్చిపరిశీలించిన స్టేజ్ కాంట్రాక్టేజ్ బిల్లును ఈరోజు అసెంబ్లీ సమా వేశంలో పరిశీలన మంత్రి డా॥ యం. కృష్ణారావుగారు మరల ప్రవేశ పెడతారు. ఈ బిల్లువలన, పెట్రోలు పన్ను పెంపకంవలన రుకోటి లక్షలు ఆదాయం రాదలదని అంచనా వేయ బడింది. సెలెక్టుకమిటీ మార్చివరిశీలిన బిల్లు ఇటీవల గెజెట్‌లో ప్రకటించ బడిన సంగతి పాఠకులకు విదితమే. ఒరిజినల్ బిల్లులో కొన్ని మార్పుల చేయడం సందర్భమున సెలెక్టు కమిటీ అధికారము శంకించబడినందున బిల్లును మరల అసెంబ్లీలో ప్రతిపాదించుటకు ప్రభుత్వం నిశ్చయించిందని బిల్లు ఉద్దే శ్యములలో ఉదహరించారు.

గుడివాడ, అక్టోబరు 30: [illegible] ఒక ఛోలీదు కాన్‌స్టేబిల్ త్రాగి డును [illegible] సేరమునకు అరెస్టుచేసి

పాకిస్తాన్ ఫిల్ముల దిగుమతులను నిషేధించాలి

కేంద్రప్రభుత్వానికి భారతీయ చలనచిత్ర నిర్మాతలసంఘం విజ్ఞప్తి

బొంబాయి, అక్టోబరు 30: పశ్చిమ పాకిస్థాన్‌లోకి భారతీయ ఫిల్ములను దిగుమతి చేయరాదంటూ పాకిస్థాన్ ప్రభుత్వం ఇటీవల విధించిన నిషేధాజ్ఞ కు ప్రతిక్రియగ భారతప్రభుత్వం ఇండియాలోకి పాకిస్థాన్ ఫిల్ముల దిగు మతిని తక్షణమే నిషేధించాలని భార తీయ చలనచిత్ర నిర్మాతల సంఘ కార్యవర్గం యీవేళ ఒక తీర్మానం చేసింది. ఈ తీర్మానం తంతివార్తా వాణిజ్యశాఖా మంత్రికి నివేదించ బడింది. కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు వారు పాకిస్థాన్ ఫిల్ములను సర్టిఫికేట్ చేయడంకూడా తక్షణమే మానుకోవా లని వారా తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

వాణిజ్యశాఖా మంత్రితో స్వయం గా యీ విషయాన్నిగురించి చర్చించే నిమిత్తం ఆయనవద్దకు ఒక రాయబార వర్గాన్ని పంపడానికికూడా కార్య వర్గం నిశ్చయించింది. జనరల్ బాడీ నవంబరు 1 వ తేదీన సమావేశమై, ముందుజరపవలసిన కార్యక్రమాన్ని గురించి చర్చిస్తుంది. పాకిస్థాన్ ప్రభు త్వం విధించిన నిషేధాజ్ఞ పాకిస్థాన్ ఫిల్ముపరిశ్రమ అభివృద్ధికి దోహదం చేయదు సరికదా దానివల్ల భార తీయ ఫిల్ముపరి

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు : మద్రాసు.

లోకల్ ఆఫీసులు :

ఎస్ప్లనేడ్, సౌకార్ పేట హ్యారీస్, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్డు, యస్పేట. మైలాపూరు, త్యాగరాయనగర్, పురసవాక్కం, పెరియమెట్టు, యపురం, తాంబరం(Sub-urban) దక్షిణ రాష్ట్రములోని అన్ని ముఖ్య ప్రదేశములందును, బొంబాయిను, బ్రాంచీలు, సబ్ ఆఫీసులు గలవు.

మూలధనము	
వసూలైనది	రు. 72,00,000
పెట్టిన చిన్నది	రు. 55,40,000
నిధులు ఫండు	రు. 62,00,000

అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.

ఎన్. గోపాల అయ్యర్, సెక్రటరీ.

జై హింద్ క్రాస్‌వర్డ్సు

నం 2, ఇగ్మోర్ వీధి, మద్రాసు-2.

పోటీ సరియైన జవాబు.

221111122

లిమిటెడ్

పూరంలోటు ఎలెక్ట్రిసిటి సిస్టమ్ తున్నారు మెంటు

ఎలెక్ట్రిసిటి సిస్టమ్ ఫోర్క్యూల్, ప్రిస్తారు (బిడ్జి పవర్ స్టేషన్ ఉన్నవి హౌస్" కట్టుటకు రాష్ట్ర మధ్యాహ్నం 3 గంటల 12, బేసిక్ బ్రిడ్జి వారు దగ్గున్న యం.ఇ.ఎస్. ఇంజనులో నూపరిం టెండెంటు (జనరేషన్) మద్రాసు సిస్టమ్‌వారిచే నీలు వేసిన కొంగీకరింపబడును. సదరు పై "బేసిక్ బ్రిడ్జి పవర్ పేరి హౌస్ కట్టుటకు" టెండరు పేరు కూడా తెలుపవలెను.

సదరు డిపార్టుమెంటు వారి లోనే ఉండవలెను. సదరు టెండరు నోటీసు- స్పెసిఫికేషన్లను, డ్రాయింగ్సు వగైరా సెట్టు జతపరిచి రూపాయలున్నూ, పేల్సు టాక్సున్నూ పంపి, దరఖాస్తు చేసి సూపరింటెండింగ్ ఇంజనీరు జనరేషన్, మద్రాసు రాష్ట్ర సిటి సిస్టమ్ పవర్ స్టేషన్, బేసిక్ బ్రిడ్జి, మద్రాసు-12, వారి దగ్గరనుండి ఉదయము 11 నుండి మధ్యాహ్నము 3 గంటలవరకు ఆఫీసు పనియు దినములలో పొందవచ్చును. టెండరు నోటీసు, పరిమాణములు మాత్రము గల సెట్టు కావలసిన 1/-న్నీ, పేల్సు టాక్సున్నూ పంపి పొందవచ్చును.

కారణము చేత పకయే ఒకటినిగాని రెండర్లనుగాని నిరాకరించు హక్కు సూపరింటెండింగ్ ఇంజనీరు (జనరేషన్) మద్రాసు ఎలెక్ట్రిసిటి సిస్టమ్ ఇంజనీరుకు తప్పకయున్నారు.

ఎస్. ఆర్. ఎన్. రావు, సూపరింటెండింగు ఇంజనీరు, (జనరేషన్)

మద్రాసు ఎలెక్ట్రిసిటి సిస్టమ్. ఇ యస్. పవర్ స్టేషన్, బేసిక్ బ్రిడ్జి, మద్రాసు-12.

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషన్

పంతోపు, కేవ పిల్లి పార్కు వద్ద కార్పొరేషన్ బాలురపాఠశాలలో ధనముగా క్లాసు రూములను కట్టుటకు నిర్ణయించిన ఫారములో, నీలు వేసిన టెండర్లు, మద్రాసు కార్పొరేషన్ కమిషనరు గారు 10—11—1952 తేది మధ్యాహ్నము 3 గంటలవరకు అంగీకరింతురు. ప్రతి టెండరు వెంట కార్పొరేషన్ ఖజానాలో బయానా క్రింది రు. 250/-లు చెల్లించిన రసీదు ఒకటి పంపవలెను. సెట్టు ఒకటికి రు 5/-లు రొక్కం చెల్లించి, పూర్తి వివరములు గల స్పెసిఫికేషనులు, డ్రాయింగులు, టెండరు ఫారం సెట్లు కావలసిన రిస్పాన్సిబిల్ వ్యక్తులు ఇంజనీరుగారి ఆఫీసునుండి పొందవచ్చు.

ఎస్. నరసింహం, కమిషనరు.

9-10 1952

ప్రకటన

నిషేధము కాంగ్రెసు కమిటిలో ఒక సభ్యుడు పెద్దాలు చేసికొని నేను 52 53 అభిప్రాయములు, ఉద్దేశ్యములు, స్వదేశీ, రిజర్వేషన్ ప్రదర్శనమును యేర్పాటుచేసి నేను చదువుతున్నాను ఈ ప్రదర్శనము ఎవరికీ ఎవరు కాంగ్రెసుకు రిజర్వు గాని, అర్థి రిజర్వు గాని యిట్టి ఉద్దేశ్యములు లేవు

[illegible] గారు ఉపాధ్యక్షుడు, కే, ఏ, బి యస్., [illegible] ఎలెక్ట్రిసిటి, మద్రాసు-6.

దేశంలో క్రమశః కంట్రోళ్ల సడలింపు

ఆహారధాన్యాల విషయంలోనూ అంతేనని నెహ్రూ ఉపన్యాసం

సాగర్, అక్టోబరు 28: బ్లాక్ మార్కెటీర్లు, ఆత్మలాభార్థులు అయినవారి దోపిడీకి దారిని కల్పించనంతమేరకు కంట్రోళ్లను భారతప్రభుత్వం సడలిస్తుందని ప్రధాని పండిత నెహ్రూ నేడిచ్చట లక్షమంది మహాజనం హాజరైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఈ ఉపన్యాసంలో భారత ప్రధాని ఆహార ధాన్యాల విషయంలో కంట్రోళ్లు ఎంతవరకు రద్దుచేయబడతాయో వివరించారు. ఈ రద్దు పద్ధతిని ఆయన సుఖ్లాపు స్వారీతో పోల్చారు. సుఖ్లాం కళ్లాలను బిగించి, ఎంతవరకు సడలించామో, ఎంతవరకు సడలించరాదో, తెలిసిన కొద్దీ వ్యవహారంగా ఈ కార్యక్రమం సాగుతుంది. సుఖ్లాం దారి తప్పుతున్నప్పుడు కళ్లాలు లాగడం లేనప్పుడు హాయిగా పోనీయడం ఈ విధంగా ఇవి సాగుతాయి. ప్రభుత్వం దేశం ఆర్థికతను గట్టి అదుపులో వుంచి, అందులో గందరగోళానికి తావులేకుండా చూస్తుంది అని ఆయన అన్నారు.

మతిపిచ్చి, వర్గపైత్యం ఇట్టివాటిల్లో పడి దేశం అభివృద్ధిని కుంఠితం చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు. దేశంలో వైవిధ్యంలో ఎంతో వుంది. అయినా, ఈ వైవిధ్యంలో ఏకత్వం గూడా వున్నదన్న సంగతిని మనం విస్మరించరాదు. వైవిధ్యంలో ఏకత్వం ఇండియా యొక్క విశిష్టత్వం. దాన్ని మనం కాపాడుకోవాలి అని ఆయన ఈ జనానికి తెలియ జెప్పారు.

దేశంలో ఉత్పత్తిని పెంచవలసి వున్న అవసరాన్ని గూర్చి, అందుకు నిమిత్తం కష్టపడి పనిచేయవలసిన అవసరాన్ని గూర్చి హెచ్చరిస్తూ, కష్టపడి పనిచేయకుండా ఏ దేశమూ పైకి రాలేదు. అట్లాగే మనం గూడా కష్టపడితే మనం దేశం పైకివస్తుంది అని సువ్యక్తం చేసారు. కొడతనంవల్ల, నినాదాలరోదివల్ల దేశం అభివృద్ధి చెందదు. కష్టపడి పనిచేస్తే అభివృద్ధి చెందుతుంది అన్నారు. దేశం అభివృద్ధికి ప్లానింగుకమిషన్ వారు ఒక పంచవర్ష ప్రణాళికను సిద్ధంచేసారు. దాన్ని అమలు జరపడంలో ప్రజలు తోడ్పడి, అది జయప్రదం అయ్యేటట్లు చూడాలని నెహ్రూ కోరారు.

దేశంలో గ్రామజనాభాపై న్యాయాలను రూపుమాటడానికి ప్రభుత్వం కృతనిశ్చయాన్ని వ్యక్తంచేస్తూ, ఇందుకు ప్రజలు ప్రభుత్వానికి ధనసహాయం, మాటసహాయం, పనిసహాయం చెయ్యాలని ఉద్బోధించారు. డబ్బులేకపోతే ఏ పని జరుగదు. దీనికోసం విదేశాలమీద ఆధారపడటం మంచిది కాదు. అందువల్ల ప్రజలు పన్నులు ఎక్కువ కడితే, ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు వస్తుంది. పన్నులు పెంచకుండా డబ్బు ఎక్కడనుంచి వస్తుంది. అని ఆయన ప్రశ్నించారు.

దేశంలో ప్రభుత్వం ఎప్పుడైనా సోషలిస్టు ఆర్థికధర్మాలనే అనుసరించవలసి వున్నదని, అయితే, అట్లా చేయడంలో తొందరపాటు కాక క్రమశః చెయ్యడం యోగ్యమని నెహ్రూ అన్నారు. ప్రభుత్వం దోపిడీ పద్ధతికి వీలు లేకట్టిన్నీ, వ్యక్తివికాసానికి ఉద్దీపనం కల్పించేటటువంటివన్నీ ఆర్థికధర్మాన్ని సెలకల్పుతున్నదని ఆయన విశదంగా చెప్పారు.

సేగర్ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం

నెహ్రూ ఈ రోజున ఇచ్చట ఒక విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం ఇవ్వడానికి, విశ్వవిద్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చారు. వేదమంత్రోక్తంగా ఈ శంకుస్థాపన మహోత్సవం జరిగింది. స్నాతకోపన్యాసానికి ముందు ఈ సేగర్ విశ్వవిద్యాలయం వారు నెహ్రూకు డాక్టర్ ఆఫ్ లెటర్సు పట్టాన్ని ఇచ్చారు. స్నాతకోపన్యాసంలో నెహ్రూ ఇండియాలో విశ్వవిద్యాలయాల్లో తయారయ్యే విద్యార్థులు విజ్ఞానులు కావాలని, అట్లా వారివల్లనే దేశం ముందుకు పోతుందని చెప్పారు. భారతీయ సంస్కృతి ధాని ప్రాశస్త్యము వీటినిగూర్చి గూడా నెహ్రూ ఈ సందర్భములో కొంత ప్రసంగం చేసారు. భూతలికి అహారపదార్థం ఏది పుచ్చుకున్నా, ఆమెకు ఇమడదు. వెంటనే వెళ్లిపోతుంది. కొంతమంది వైద్యులు ఆమెను పరీక్షించిచూచారు గాని ఏమీ చెప్పలేకపోయినారట.

పార్టీ ప్రతిష్ఠలకు ప్రాకులాడక పరస్పరం సహకరించండి

విజయవాడ కౌన్సిలర్లకు చలపతిరావుగారి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 28: "పురపాలక సంఘములలో సుపరిపాలన సాగించి, ప్రజాసేవ పట్టణసేవ చేయు సదుద్దేశ్యములో యేర్పాటైన పార్టీల వారందరూ వారివారి పార్టీ ప్రతిష్ఠల కోసం ప్రాకులాడకుండా, ఒకరితో ఒకరు సహకరించే మార్గాలను అన్వేషించండి" అని విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు తెన్నేటి చలపతిరావుగారు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పురపాలక సంఘాధ్యక్షుని ఎన్నిక సందర్భంలో ప్రజలు జరుపుచున్న వదంతులను ఖండిస్తూ, తాము, కమ్యూనిస్టులతో మంతనాలు జరపలేదు. జరుపులేదు అనీ, స్వతంత్రులతో కలిసి, స్వతంత్ర పార్టీని నిర్మించుటకు ప్రయత్నము చేయలేదు చేయుటలేదని, స్వతంత్రులే లేనపుడు, స్వతంత్రులతో రాయబారము జరుపుట ఎట్లు సాధ్యమో ప్రజలే ఊహించుకొనవలెనని" అన్నారు.

"అన్ని పార్టీలతో సహకరించి వారి సహకారం పొందడమేనా ఆశయమైన పుడు కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలపై దుష్ప్రచారము చేయుచుంటి అని వేకిని గాను. అసలు, పురపాలక సంఘములో వ్యవహరించుటకు రాజకీయ పార్టీల పేర్లతో ఎన్నికలలో పాల్గొన నవసరము లేదని కొంతకాలము నేను అభిప్రాయపడుచుంటిని. పురపాలక సంఘ ఎన్నికలు ప్రకటించినపుడు నేను నా పార్టీలో గల మిత్రులకు, యితర పార్టీల నాయకులకు నా అభిప్రాయము తెలియచేసితిని. ముఖ్యమైన మూడుపార్టీలు కాంగ్రెసు ప్రజా సోషలిస్టు, కమ్యూనిస్టులకు కొంచెమించుగా మూడు భాగములుగా స్థానములు లభించునని వాటిలో యే రెండు పార్టీలైనా సహకరించిన యెడల ఓటర్లకు సుపరిపాలన కలిగించ లేమని గూడా మనవి చేసితిని. కాని నా సూచనను, ఏ రాజకీయ పార్టీవారు ఖాతరు చేయలేదు. నామినేషన్లు దాఖలు అయిన తరువాత 10-9-52వ తేదీన అన్ని పార్టీల అభ్యర్థులను ఆహ్వానించి పార్టీ కక్షులకు అతీతమైన కౌన్సిలును ఎన్నుకోవలసిన అవశ్యకతను సరించి విజ్ఞప్తి చేశాను. ఇది కూడా గాలికి పోయింది. ఎన్నికలలో ఏ పార్టీకి ఎన్ని స్థానములు లభించినదీ, దేనికి మెజార్టీలేనిది తెలిసిన విషయమే."

గాలి, వెలుతురే ఆహారంగా బతుకుతున్న బాలిక

మెర్క్రా, అక్టోబరు 29: ఇక్కడికి 12 మైళ్లు దూరంలోవున్న సుంతికుప్ప అనే గ్రామంలో 16 యేళ్లయువతి ఒకతే 6 నెలలుగా అన్నపానాలు తీసుకోవటం లేదనీ, ఈ నిరంతరోపవాసాలవల్ల ఆమె ఎంతమాత్రం కృశించకపోగా, ఎప్పటి ఉత్సాహంతో ఓపికతో ఇంటిపనులు చేసుకుంటోందనీ, ఇదివరకు ఎన్నడూ కనివిని ఎరుగని ఈ అద్భుతాన్ని మన వైద్య ప్రవీణులు శాస్త్రజ్ఞులు పరిశోధించవలసి వుందనీ, పార్లమెంటు సభ్యుడు సోమన్న గారు ఈ వేళ ప్రకటించారు.

ఆ పిల్లను తాము స్వయంగా చూచినట్లున్నూ తన దృష్టికి ఆమెచిక్కినట్లు గాని, రోగిష్టురాలువలె గాని కన్పించలేదనీ, ఆయన తెలియజేశారు. తలిదండ్రులు అనేకసార్లు ఆమెచేత బలవంతంగా తిండి తినిపించారు. కాని లోభలికి అహారపదార్థం ఏది పుచ్చుకున్నా, ఆమెకు ఇమడదు. వెంటనే వెళ్లిపోతుంది. కొంతమంది వైద్యులు ఆమెను పరీక్షించిచూచారు గాని ఏమీ చెప్పలేకపోయినారట.

పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రాలు

కేంద్ర ప్రభుత్వ పథకం

ఎర్నాకులం, అక్టోబరు 28: పారిశ్రామికంగా వెనకబడివున్న రాష్ట్రాలలో పరిశ్రమలను ప్రారంభించడాన్ని గూర్చి ఒక పథకాన్ని లియాగు చేయవలసిందిగా తాను తన సహచారులను కోరివున్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నెడిచ్చట వ్యక్తం చేశారు.

ఆంధ్రరాష్ట్రి సాధనోపాయం

విద్యామంత్రి కృష్ణారావుగారి సలహా

భీమవరం, అక్టోబరు 29: మద్రాసు రాష్ట్ర విద్యాశాఖామంత్రి డా॥ ఎం. వి. కృష్ణరావుగారు యివాళ యిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ఆంధ్రరాష్ట్రం విషయం మాట్లాడుతూ విభిజనసంఘం ఏర్పడేటప్పుడు మనం అంగీకరించినట్లుగా నిర్వివాద ప్రాంతాలతోనే రాష్ట్రం యేర్పడుచుకోవాలని ప్రయత్నిస్తే, ఆంధ్రరాష్ట్రం ప్రజాభిలాష ప్రకారం త్వరలోనే ఏర్పడుతుంది. అని సలహా ఇచ్చారు.

భాష ప్రాతిపదికగా రాష్ట్రాలు పునర్విభజన తనఅభిలాష అని ఈసందర్భంలోనే చెప్పారు.

మద్రాసు విషయం ప్రస్తావించి ఇలా చెప్పారు: ఆంధ్రరాష్ట్రం నిర్మించడానికి ముందుగా మద్రాసు భవిష్యత్తు తేలాలని మరతు పెట్టడం ఆచరణయోగ్యమైన పద్ధతిగాదు. మద్రాసును వదులుకోవడానికి మనం అంగీకరించి సప్పుడు, మద్రాసు భవిష్యత్తు ముందు తేలాలని మరతు విధించగూడదు కూడా. అదీగాక మద్రాసుపై, ఆంధ్రులకు, అరవలకు, తెదితెరులకు యే హక్కులున్నవి, అన్న విషయాలు మళ్లీ తిరుగదోడితో, సహజంగా తీవ్ర భేదాభిప్రాయాలు ఉత్పన్నమాయయి. తప్పనిసరిగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో ఆర్థికాలం వాయిదా పడుతుంది. ఈ భేదాభిప్రాయాలన్నీ, పరిష్కార మయ్యేవరకూ, అన్ని భాషా రాష్ట్రాల నిర్మాణం జరిగేంతవరకూ మనం వేచిఉండటమో లేదోనిర్ణయించుకోవాల్సి ఉంటుంది. మిగతా భాషా రాష్ట్రాల కంటె ముందుగా ఆంధ్రరాష్ట్రం యేర్పడాలనుకుంటే, ఆంధ్రులు, సరసమైన ఆచరణీయమైనవిధానాన్ని అనుసరించాలి. రాష్ట్రం విషయంలో, రాయలసీమ అభిప్రాయాలు సర్కారు జిల్లాల ప్రజల అభిప్రాయంతో సమన్వయం కుదుర్చడానికి ప్రయత్నం జరిగిందీ లేనిదీ పరిచూచుకొంటూ ముందుకు సాగాలి. అలా కాకపోతే పాత వివాదాలలో యే ఒక్కటినీ సమసిపోనివ్వక, వాటిని తిరుగతోడితో, ఫలితం, రాష్ట్రం మరికొంతకాలం వాయిదా పడడం, మరినిస్పృహలు కావడం తథ్యం. రాష్ట్రం విషయంలో ఆంధ్ర ప్రజల నెదుర్కొంటున్న సమస్యలివి. వాటిని పరిష్కరించుకోవడం, సత్యాగ్రహానికి, ప్రత్యక్షచర్యకు పూనుకొంటే, అవన్నీ, యిదివరకు మాదిరే నిష్ఫల మౌతాయి. మనల్ని, మన లక్ష్యానికి సన్నిహితం చేసేబదులు, మన వురోగమనానికి అడ్డుతగులుతాయి. రాయలసీమ సర్కారు ప్రజల అభిప్రాయం ఒక్కటయ్యే అవకాశాన్ని వమ్ముచేస్తాయి." అని కృష్ణారావు గారన్నారు.

సభలో మంత్రులకు ప్రశ్నపరంపర

భీమవరం, అక్టో 28: స్థానిక పురపాలక సంఘ కార్యాలయావరణలో, మద్రాసు మంత్రులు గౌ॥ యం. వి. కృష్ణారావు, శంకరరెడ్డిగారలకు సన్మానము చేయబడింది.

ప్రజల కోరికపై, మంత్రులిరువురూ పురమందిరంలో యేర్పాటు చేయబడిన బహిరంగ సభకు హాజరైనారు. సభకు మాగంటి సీతారామదాసుగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర సమస్యపై సభలో మంత్రులు సమాధానించి ప్రశ్నలవర్షం కురిపించారు. వీటికితోడు, పత్రులకొద్దీ చీట్లను పంపించారు. వీటన్నింటికి కృష్ణారావుగారు సమాధానం చెబుతూ, రాజాజీసహా ప్రతిఒక్కరూ, తమిళ సోదరులు ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని అభిలషిస్తున్నారని, రాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన వివిధ విషయాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియజేశారు. సభికులు యీ సమాధానానికి తృప్తిపడక, అన్నివిషయాలు వివరంగా చెప్పండని కోరారు. యమ్. వి. కృష్ణారావుగారు, శంకర రెడ్డి గారు యిన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పడం సాధ్యంగాదని చెప్పి సభనుండి సెలవు పుచ్చుకొని వెళ్ళారు. సభనుండి సరాసరి డబ్ల్యు. సి. జి. కళాశాలకు వెళ్ళారు. కళాశాల పాలకవర్గం సిబ్బంది మంత్రులకు విందు చేశారు.

శంకరరెడ్డిగారు గ. గోదావరి జిల్లా బోర్డు అధ్యక్షుడు సీతారామదాసు, మూర్తిరాజు ఎం. ఎల్. ఎ., నరసింహదేవర సత్యనారాయణగార్లతో కలిసి పాలకొల్లునుంచి నిన్న సాయంకాలం యిక్కడికి వచ్చారు. పురపాలకసంఘ కమీషనర్ ఆర్. రామారావు గారు [illegible] నాయుడు, వైస్ చైర్మన్ [illegible] గారలు స్వాగతమిచ్చారు. తదనంతరం పశ్చిమగోదావరిజిల్లా పంచాయితీల మహాసభలో పాల్గొన్నారు. మంత్రులకు స్వాగతపత్రాలు సమర్పించబడినవి.

సభానంతరం, పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చారు. [illegible] పౌరసన్మానం ఇవ్వబడింది.

భీమవరం పురపాలక [illegible] యు. ఎల్. సి. ఎం. [illegible] ప్రక్కనవున్న 3 ఎకరాల స్థలం, అందు లోని తాలూకాబోర్డు ఆస్పత్రి భవనాలు, పత్రం ఉచితంగా [illegible] జిల్లాబోర్డు నిచ్చియుంచింది. [illegible] వెంకయ్యనాయుడు అంగీకరించినట్లు, అధ్యక్షులు సూగంటి సీతారామదాసుగారు చెప్పారు.

తెనాలి చైర్మన్

చంద్రమౌళి సత్యనారాయణగారు కాంగ్రెసు అభ్యర్థి

తెనాలి, అక్టోబరు 28: ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన కొందరు కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెసు కార్యాలయమును, ఆలపాటి వంకటరామయ్యగారి అధ్యక్షతన సమావేశమై "చైర్మన్ పదవికి" చంద్రమౌళి సత్యనారాయణగారిని కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించారు. సభ్యులందరు కాంగ్రెసు ప్రమాణపత్రాలపై సంతకాలు పెట్టారు. వంకటరామయ్యగారు సభ్యులకు కృతజ్ఞత తెలిపారు.

ఆర్మూరు గ్రామంలో సభపై నిషేధం

144 వ సెక్షన్

హైదరాబాదు, అక్టోబరు 30:- నవంబర్ 28 నుంచి ఒక వారంరోజుల వరకూ నిజామాబాద్ జిల్లా ఆర్మూరు గ్రామంలో సభలు, సమావేశాలు మొదలైనవన్నీ నిషేధించబడ్డవి. ఒక పోలీస్ కాన్‌స్టేబుల్ వ్యక్తిగత స్పర్థలమీద మరొక వ్యక్తిని కాల్చి, గ్రామస్థుల చేత చంపబడటమే దీనికి కారణం.

ప్రజలు పోలీసు స్టేషన్‌మీద పడి అందులో దాక్కున్న కాన్‌స్టేబులును బయటికి లాగి సందర్భంలో మరొక కాన్‌స్టేబుల్, రైటర్ గాయపడి ఆస్పత్రిలో జేర్చబడ్డారు. ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

కడపవిద్యార్థి ఆత్మహత్య

కడప: అక్టోబరు 29: ఇక్కడి యూనియన్ కమిషన్ హైస్కూలులో హయ్యర్ గ్రేడు (లెయిటింగు చదువుతున్న (రాజంపేట తాలూకా) కె సుబ్బారాయుడు అను 20 ఏండ్ల విద్యార్థి, స్కిల్ల్ స్థంభమువద్ద మద్రాసు బెంగళూరు ఎక్స్‌ప్రెస్ క్రిందపడి మరణించాడు.

జీవితంపై రోత పుట్టి ఆత్మహత్య చేసుకొంటున్నానని, తన శవానికి తన మర్యాదలతో అంత్య సంస్కారములు జరపాలని, తెలుపుతూ అతను ఒక ఉత్తరం వ్రాసి దగ్గర ఉంచుకొన్నాడట. స్వ. వి.

పిల్లిగొల్లపాలెంలో దొంగసారా స్వాధీనం

బందరు, అక్టోబరు 27: బందరు టౌన్ (1 నెంబరు) ప్రొహిబిషన్ స్పెషల్ సబ్ ఇన్‌స్పెక్టరు జి. మాధవ రెడ్డి, డిప్యూటి ప్రొహిబిషన్ ఆఫీసరు కె. శంకరరావుగారు, 24 వ తేదీ రాత్రి సిబ్బందితో వెళ్ళి పిల్లిగొల్లపాలెం గ్రామంవద్ద ఇత్తడిబిందెతో షుమారు 10 గ్యాలన్ల లెక్కన్న సారాను స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. మరునాడు బందరు స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరిచారు. స్వ. వి.

దేవాలయముల నుండి విరాళములు

కార్పరేషన్ ప్రతిపాదనకు ప్రభుత్వ నిరాకరణ

మదరాసు, అక్టోబరు 30: శ్రీ పార్థసారథిస్వామి, కపాలేశ్వర దేవాలయము, గిండీలోని లిటిల్ మౌంట్ చర్చి నుండి ఉత్సవసమయములలో శానిటరీ ఏర్పాట్లు చేయుటకు అయ్యే వ్యయం క్రింద విరాళములు వసూలు చేయాలనే కార్పరేషన్ ప్రతిపాదనను మదరాసుప్రభుత్వం నిరాకరించింది.

కపాలేశ్వర దేవాలయమునుండి రు 600 లు, పార్థసారథి గుడినుండి రు 160 లిటిల్ మౌంట్ చర్చినుండి రు 300 లు కార్పరేషన్ వసూలు చేయుటకు అధికారమును కోరింది.

ప్రభుత్వి ధర్మదాయాల కమిషనర్ ప్రజారోగ్య డైరెక్టర్లతో సంప్రదించిన మీదట ప్రభుత్వ జారీచేసింది.

కపాలేశ్వరగుడి విషయంలో కార్పరేషన్‌కు ఉత్సవసమయంలో రోడ్ మార్జిన్‌ను అద్దెకు ఇవ్వడం ద్వారా 1950-51 లో రు 2300 వచ్చింది. ఖర్చు 991-13-0 అయింది కనుక ఖర్చుకంటె ఆదాయం ఎక్కువగ వున్నందున విరాళంకోరటం కార్పరేషన్‌కు సబబు కాదని ప్రభుత్వం ప్రభుత్వంలో పేర్కొన్నది.

పార్థసారథి గుడివిషయంలో ఖర్చు చాల స్వల్పమనటయేగాక గుడిఆస్తి క్రింద రు. 5 వేలు చెల్లిస్తున్నందున విరాళము విధించవలసిన అవసరం లేదని ప్రభుత్వం సూచించింది.

ఆర్థికస్థితి బానుపడేవరకు లిటిల్ మౌంటు చర్చినుండి విరాళము వసూలు చేయుటకు వీలులేదనికూడ ప్రభుత్వం కార్పరేషన్‌కు తెలియజేసింది.

మదరాసు లెజిస్లేచర్ కమ్యూనిస్టుపార్టీ

మదరాసు, అక్టో 31: మదరాసు లెజిస్లేచర్ కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ నవంబరు 1 తేదీ ఉదయం 9 గంటలకు యు నైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంటు జనరల్ బాడీ 2 తేదీ సాయంత్రం పార్టీ కార్యాలయంవద్ద సమావేశమౌతాయని కార్యదర్శి శ్రీ పి. వెంకటరెడ్డిగారు తెలుపుతున్నారు.

దేశభాషలకు దేవనాగరి లిపి

ప్రధానమంత్రి సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 29: "సమానభావమున, పరస్పర గౌరవభావమున, విశ్వమానవ సోదరభావమున ప్రజలు పరస్పరము సహకరించడం నేర్చుకోవాలి. కలిసిపనిచేయడం నేర్చుకోవాలి" అని ప్రధాని పండిత నెహ్రూ బాలబాలికాభటులకు శిక్షణనగరపే 300 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు సమావేశమైవున్న సభలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు.

జేరేంలో బాలబాలికాభటోద్యమమును బలపరచడానికి, వ్యాపింపజేయడానికి మార్గాలు ఆలోచించే ఉద్దేశ్యంతో వీరు యిక్కడ సమావేశమవుతున్నారు. ఈ సభిరోజులు జరుగుతుంది. బాలబాలికాభటులను ఉద్బోధిస్తూ ప్రధాని యింకా ఇలా అన్నారు: "సేవాదర్శము మంచిదే. కాని యితరులతో సహకరించేభావము, ఇతరులతో కలిసి పనిచేసేభావము మీరు అలవరచుకోవలెనని కోరుతున్నాను. ఇతరులభావమును అర్థం చేసుకొని, మేము ఎక్కువ, ఇతరులు తక్కువ అనే అహంకారం విడనాడి, ఇతరులతో కలిసి పనిచేయడం ఉత్తమోత్తమమైన సేవ. ఇట్టి పరస్పర సహకారభావం వున్నప్పుడే నవభారత భవిష్యత్తు ఉజ్వలంగా వుంటుంది. పంచవర్షప్రణాళిక, కమ్యూనిటీ ప్రాజెక్టులు నవభారతానికి పునాదులు వేసేవిగా వున్నాయి. ఇకముందు మీరు సభలు చేసేటప్పుడు ఆసామ్ బాలబాలికాభటులనుగూడా ఆహ్వానించాలి. ఇదివరలో వారిని అశ్రద్ధచేస్తూ వచ్చారు. తాముగూడా భారతదేశంలో చేరిన వారనే భావం వారికి కలిగించాలి. ఆసామ్ ఒకమూల వున్నది. వారిని గూర్చి మనము, మనలనుగూర్చి వారు తెలుసుకోవడం అవసరము. భారతదేశమనే పెద్దకుటుంబంలో తాముగూడా ఒక భాగమని వారు భావించేటట్లు చేయాలి.

ప్రాంతీయ లిపులస్థానే దేవనాగర లిపి

ఇంగ్లీషులోను, హిందీలోనుగూడా ఉపన్యసించాల్సిందని కోరగా రాష్ట్రీయలిపులస్థానాన్ని దేవనాగరి ఆక్రమిస్తే ప్రజలు రెండుమూడు భాషలను సులభంగా నేర్చుకోవీలవుతుందని చెప్పతూ ప్రధాని ఇలా అన్నారు: "భారతి ప్రజలలో విశేషభాగం రెండుభాషలను మూడు భాషలనుగూడా నేర్చుకోవాల్సిన సమయం వచ్చింది. ప్రాంతీయ భాషలు దేవనాగరిలిపిని అవలంబిస్తే రెండుమూడు భాషలను సులభంగా నేర్చుకోవచ్చు. కొన్ని ప్రాంతీయ లిపుల స్థానాన్ని దేవనాగరిలిపి ఆక్రమిస్తే చాలాబాగా వుంటుంది. కొన్ని ప్రాంతీయ భాషలను దేవనాగరిలిపిలో వ్రాసి లిపుల సంఖ్యను తగ్గించే ప్రయత్నమైనా జరగాలి. ఇటీవల నేను ఆసామ్‌లో పర్యటించినప్పుడు ఒక ఖాసీ పిల్లవాడు నావద్దకు వచ్చి ప్రాథమిక పాఠశాలలో ఖాసిని లాటిన్‌లోను ఆసామీస్‌ను బెంగాలీని పోలిన భాషలోను, హిందీని దేవనాగరి లిపిలోను నేర్చుకోవాల్సి వచ్చిందని అన్నాడు. ఇంగ్లీషుగూడా నేర్చుకోగోరాడు. ఆసామీస్‌ను దేవనాగరి లిపిలో నేర్చుకోగూడదా? అని అడిగాడు. ఈ సూచన మంచిదేనని నేను అనుకొన్నాను."

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 31:

బంగారు-వెండి నేటిసుధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎక్స్‌ఛేంజ్ బొమ్మ

నేల్సు టాక్సుతో సహా	రు. 62-8-0
పెట్లా బంగారు తులం	రు. 85-0-0
మూస బంగారు	రు. 84-8-0
సీమవెండి తులం 100 కి	రెడి 158-0-0
వెండి తులం 1-కి	రు. 1-10-0

వేరుశనగ:

(531 పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడంగులు మెషిన్- నేల్సుటాక్సుతో సహా)

పెద్దసరు	రు. 164
ఉత్తరపు సరుకు	రు. 167
వేరుశనగనూనె ఏక్సుపెల్లర్ బిలో 9% (500 పౌ.)	రెడి చిల్లరధర రు. 320
టెంకాయనూనె (37½ పౌనులు గల అంబుమార్కు	రు. 33-0-9
ఎం.ఎన్. బ్రాండ్ డబ్బా)	32-8-9
ఎన్. ,,	రు. 31-8-9

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం.)

హైద్రాబాద్, అక్టోబరు 31:

బంగారం తు. 1-కి	99-4-0
వెండి 100 తు.	179-0-0
పసుపు పల్లా	35-55
పెసలు	54-0-0-57-12-0
కందులు	54-0-0, 60-0-0
మినుములు	63-0-0-64-0-0
లంకలు	57-0-0-57-8-0
ఉలవలు	53-0-0-[illegible]-0-0
కందిపప్పు పెద్దది	[illegible]-77
కందిపప్పు చిన్నది	70-[illegible]
పెసరపప్పు	80-0-0-81
మినప పప్పు	85-0-0-[illegible]
వేరుశెనగపప్పు	60-0-0-[illegible]-0-0
అముదాలు	70-12-0-71-[illegible]-0
చింతపండు	50-[illegible]-0-0
మిర్చి	60-0-0 110-0-0
పసుపులు	50-0-0

ప్రకటన

K.S.P. JADI BEEDI
REGISTERED.NO.115353
UNDER TM. ACT 1940.

పై ట్రేడ్ మార్కు చిట్టప్రకారము వేలూరు, K. S. పెరియస్వామి మొదలియార్ కు చెందియున్నది. దీనిని ఎవరు గాని దురుపయోగ పరచిన యెడల చట్టప్రకారము చర్యకు బాధ్యులు కాగలరు.

వి. ఆర్. వెంకటేశన్,
ట్రేడ్ మార్కు న్యాయవాది,
వేలూరు, యస్. ఎ.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

దిగువ వివరించిన దక్షిణ ఇండియా రైల్వే ఇంజనీరింగు జిల్లాలకు సేకు, గట్టి అడవి కొయ్య తుంటలు (Scant lings) పలకలు, రీపర్లు సప్లయి చేయుటకు 1952 సం॥ నవంబరు 18-వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12 గంటల వరకు మద్రాసు-3, దక్షిణ రైల్వే, చీఫ్ ఇంజనీరుగారిచే సీలు వేసిన టెండర్లు దాఖలు చెసికొనబడును.

జోన్ 1 రాయపురం, గుంతి, విల్లుపురం జిల్లాలు, పాకాల సబ్ డివిజను

,, 2 బెజవాడ, గోదావరిజిల్లాలు, గుంటూరు సబ్ డివిజను.

,, 3 నెం, కన్నమూరు జిల్లాలు.

,, 4 తిరుచిరాపల్లి, తంజావూరు, మధుర, తిరునల్వేలి జిల్లాలు.

,, 5 బెంగుళూరు సిటి, మైసూరు జిల్లాలు, గుంతికల్లు సబ్ డివిజన్

,, 6 హుబ్లి, మార్మగోవా, బెల్గాం జిల్లాలు, బళ్లారి సబ్ డివిజను

టెండర్లు నిర్ణీత ఫారములో నుండవలెను పదరు ఫారములు, ఖరీదు క్రింద రు 10/- లు (పది రూపాయలు మాత్రమే) మద్రాసు-3 దక్షిణ రైల్వే సైనాక్షియల్ అడ్వైజరు, మరియు చీఫ్ అకౌంట్సు ఆఫీసరుగారికి చెల్లించి, పదరు రసీదును చూపి, చీఫ్ ఇంజనీరు వారిద్వారా పొంపవచ్చును, ఏ టెండర్ల లో గాని టెండరు ఫారముల ఖరీదు వాపసు చెయబడదు.

టెండరు ఫారములు 14-11-1952 తేది శుక్రవారము మధ్యాహ్నము 3 గంటలవరకు జారీ చెయబడును.

మద్రాసు 3 దక్షిణరైల్వే సైనాక్షియల్ అడ్వైజర్ మరియు చీఫ్ అకౌంట్సు ఆఫీసరుగారికి ముందుగా [illegible] 1,000/-లు (వెయ్యి రూపాయలు) [illegible] పదరు రసీదును [illegible] టెండర్లతో [illegible] సర్టిఫికేటులను [illegible] గాని, ఏ టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత చీఫ్ ఇంజనీరుగారికి లేదు.

[illegible]

మార్కు డవెల్ & కంపెనీ లిమిటెడ్ విశాఖపట్నము.

1952 నవంబరు 9-వ తేదినుండి ఆఫీసు మూసివేయబడునని వినయపూర్వకంగా తెలియపర్చుచున్నారు.

అదే మొదలు ఖాతాదార్లు వారి అర్డర్లు, విచారణలు వగైరాను గమనించుటకై నేరుగా మద్రాసు ఆఫీసుకు పంప గోరగలమయినది. అవసరమని తోచిన, వెంటనే వారి పనులు జరుగుటకై, 1952 నవంబరు 1-వ తేదినుండే, మద్రాసు ఆఫీసుకు అర్డర్లు పంపవచ్చును.

మార్కు డవెల్ & కంపెనీ లిమి,
పోస్టు బాక్సు 36,
జాకంసు గైట్ బీచ్, మద్రాసు-1.



[illegible] సంబంధించి వున్న రాష్ట్రాలకు అందజేస్తారు, ఈ నివేదికపై, అందులోని సూచనలను ఈ ప్రాజెక్టుల విషయంలో [illegible] అందరి అభిప్రాయాలను తెలియాలని, ఆ అందరికీ అట్టి అవకాశము కల్గించాలని కమిషన్ వారు [illegible] ప్రభుత్వాల వారిని అడిగారు. [illegible] కమిటీవారి అవసర నివేదికలు కొన్ని సిఫార్సులు [illegible] ఇప్పుడు ఈ పరిశీలనబరిగిన అవంతరంబాటిని రిస్తే పంపకరించడం గూడా [illegible]. అందువల్ల స్థానికం కమిషనుకుంటున్నదంటే, అవసరమైన, అనిఫార్సులను ఇప్పుడు [illegible] నవసరం లేదనుకుంటుంది [illegible] వారు ఖోస్లా కమిటీని ఈ సించుమన్నాము.

"పంచాయితీలకు భూమి శిస్తు 4గోపంతులివ్వాలి"

కృష్ణాజిల్లాపంచాయితీమహాసభ: సత్యనారాయణగారి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, అక్టోబరు 29: నేడిక్కడ జరిగిన కృష్ణాజిల్లా పంచాయితీల ప్రథమ మహాసభకు అధ్యక్షతవహించిన నరసింహదేవర సత్యనారాయణగారు ప్రభుత్వం తక్షణమే తమ నిబంధనలనుమార్చుకొని ఏప్రదేశములో సైనా వనూలు చేసిన భూమిశిస్తులో ¼ వ భాగం ఆప్రదేశములోని పంచాయితీలకు యివ్వవలెనని ప్రస్తుతం పంచాయితీలకు అనుమతించిన పన్నుల వల్ల లభించే ధనం చాలా స్వల్పం గనుక యీ విధంగా వాటి ఆదాయం పెంచి, గ్రామ అభివృద్ధి కార్యక్రమముల సులభముగా అమలు జరుపుటకు తోడ్పడవలెనని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రప్రభుత్వం తమ ఆదాయంలో హెచ్చుభాగమును గ్రామాభివృద్ధికోసం వినియోగించకపోతే పల్లెప్రాంతాలలో కరవు, రోగం యిత్యాది పీడలు తాండవించునని హెచ్చరించారు. పంచాయితీలలో రహస్య ఓటింగుపద్ధతి అమలుజరపాలని, మేజరు, మైనరు పంచాయితీలన్న వ్యత్యాసం పోవాలనిగూడా, అధ్యక్షులు తమ ప్రసంగంలో తెలిపారు.

మహాసభ యీ సాయంత్రం విజయవాడ రామమోహన లైబ్రరీ హాలులో జరిగింది.

జిల్లాలోని మొత్తం 228 పంచాయితీలలోను షుమారు 100 మంది పంచాయితీబోర్డు అధ్యక్షులు మహాసభకు హాజరయ్యారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఆలూరు వెంకటరత్నంగారు ప్రతినిధులను, మంత్రిగారిని ఆహ్వానిస్తూ ప్రసంగించారు.

మంత్రి శంకరరెడ్డిగారి ప్రారంభోపన్యాసం

మహాసభను ప్రారంభిస్తూ స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీనాయకంటి శంకరరెడ్డిగారు గ్రామస్థులలో ఐకమత్యమును పెంపొందించుకో వలయునని విజ్ఞప్తి చేశారు.

పంచాయితీల చట్టానికి చేయతలపెట్టిన మార్పులు మంత్రివర్గము మొత్తమునకు సంబంధించిన విషయమని, తాను యిప్పుడేమీ చెప్పజాలనని, యేమైనా గ్రామాలలోని పరిస్థితులు, పాత అనుభవాలను గురించుకొనే యే మార్పులైనా చేయబడగలవని శ్రీ శంకరరెడ్డిగారు అన్నారు.

కొన్ని కొన్ని పంచాయితీలకు ఓవర్సీర్లనుగాని, సూపర్ వైజరులను గాని నియమించవలసినదను కోర్కెనుగూర్చి ప్రస్తావిస్తూ కొన్నిచోట్ల ప్రయోగార్థంగా వేయడం జరిగిందని, ఆ అనుభవాలను దృష్టిలో నుంచుకొని, తగినంత మంది సాంకేతికగా శిక్షణ పొందిన వారు ఉన్నప్పుడు ఆ విషయం పరిశీలించగలమని అన్నారు.

గ్రామాలు బాగుపడితేనే గాని దేశం బాగుపడదని, గ్రామ ప్రజల ఐకమత్యంగాను, ధీరోదాత్తంగా ప్రవర్తించవలయునని విజ్ఞప్తి చేశారు.

చిన్న పంచాయితీల ఎన్నికలను గూర్చి ప్రస్తావిస్తూ బాలెట్ విధానాన ఎన్నికలు జరుపుటకు చాల కాలం పడుతుందని, చాల ఖర్చు గూడా అవుతుందనీ అన్నారు.

అధ్యక్షోపన్యాసం

మహాసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు యిలా అన్నారు:

గతపదిఘాలుగా చట్టములో ఎన్ని మార్పులు చేసినా పంచాయితీలకు సరైన పునాది లేర్పడకపోవడం, చాలా దురదృష్టం. బ్రిటిష్ పాలనలో శతాబ్దం పైగా అశ్రద్ధచేయబడి జీవన్మృతులైన పంచాయితీలకు, స్వాతంత్ర్య సముపార్జానంతరం దేశపునరుద్ధరణ ప్రయత్నాలలో ప్రధానపాత్ర నీయవలసి వచ్చింది.

1920 వ సం॥ రపు పంచాయితీ చట్టము ఎంతో ప్రజోపయోగకరముగా రచింపబడి ఆమోదింప బడినది. ఈ చట్టమునందు, పంచాయితీలకు పన్నుల విధించుకొను అధికారమివ్వబడి, గ్రామీణులకు ప్రయోజనకరమగు పనులు చేసికొను స్వాతంత్ర్యమివ్వబడినది.

దురదృష్టవశాత్తు, 1920 సం॥ రపు పంచాయితీ చట్టము రద్దుచేయబడి, పంచాయితీ లన్నియు 1930 సం॥ రపు చట్టము ప్రకారము స్థానిక సంస్థలలో ఐక్యము చేయబడినవి. ఈ చట్టముతో పంచాయితీలు, తమ సత్వమును, వ్యక్తిత్వమును, కోల్పోయినవి. రిజిస్ట్రారు [illegible] సదవి పూర్తిగా బద్దలు చేయబడి. [illegible] అధికారము లన్నియు తమ వ్యవ[illegible] సంస్థల ఇన్స్పెక్టరుకు దత్తమై పూర్తిద్రించే [illegible] స్థానికసంస్థల భూయారక్షణ [illegible] పంచాయితీలు పూర్తిగా [illegible] సల్ హెరాల్డువా [illegible] ఎన్నికలు రాష్ట్రం లో [illegible] పంచాయితీలను స్థానిక [illegible] ఇచ్చారని తెలుస్తు [illegible] కనుక [illegible] యిప్పటికి [illegible] కలిగిస్తు [illegible] ఓటింగు పద్ధతి [illegible] ప్రయత్నించుట [illegible] వ్యవహారం [illegible] కొలమంజ [illegible]

1950 వ సం॥రపు పంచాయితీ చట్టము ప్రకారము మేజరు, మైనరు పంచాయితీలకు చాలా తేడా ఉంది. ఈ తేడాలు పూర్తిగా పోవాలి. అన్ని పంచాయితీలు సమభావంతో ఆదరింపబడాలి. జనాభా 15 లేక 20 వేలు దాటిన పంచాయితీలలో మైనరు మున్సిపాలిటీలుగాను, 15 వేల లోపు జనాభాకల పంచాయితీలను మేజరు, మైనరు తేడాలుంచకుండా సమభావంతోను ఆదరించాలి.

భూమిశిస్తులో నాయగోవాటా

1950 సం॥రపు పంచాయితీ చట్టపు 21 వ సెక్షను ప్రకారం ప్రభుత్వం ప్రతి సంవత్సరము రాష్ట్రములో ఆ సంవత్సరం బాపతు రెవన్యూ ఆదాయము (నీటి తీరువాయి సహా 12½%) ను కేటాయింపుచేసి, రెండవ తరగతి పంచాయితీలకు ఆయా జనాభాల వరకడిని విరాళాలుగా పెంచిపెడుతూండాలి. గ్రామీణులపై క్రొత్తపన్నుల విధింపు మూలముగా ప్రభుత్వాదాయము వృద్ధిపొందినప్పటికీ, సైపద్ధతిని చట్టరీత్యా ప్రభుత్వ మములలో పెట్టలేదు.

బొంబాయిలో, ప్రభుత్వమువారు తమ భూమి శిస్తులో 15% పంచాయితీలకు ఉచితార్థముగా యిచ్చుచున్నారు. కాబట్టి, ప్రభుత్వమువారు తక్షణమే తమ నిబంధనలను మార్చుకొని, ఏ ప్రదేశములో వసూలుచేసిన భూమి శిస్తులోని ¼ భాగమును ఆ ప్రదేశములోని పంచాయితీకి యిచ్చివేయవలెను. వృత్తి పన్ను, ఇళ్ళ పన్ను, బండ్ల పన్ను, యిత్యాదులవల్లవచ్చే గ్రామాదాయము స్వల్పము. అందులోను బీదవాళ్ళు తమ జీవనాధారపడే లేకుండా కష్టపడుతుంటే పన్నులెక్కడిచ్చుకోగలమని విన్నవింతురు. పంచాయితీ ఆదాయము స్వాధ్యమైనంతవరకు పెంచినగాని, అవసరములను సంతృప్తి కరముగా చేసికొనలేరుండరు. గ్రామములు దుర్భిక్షము, రోగము, మృత్యువులకు పుట్టినిళ్ళైనవి. పీడలన్నియు చెత్త, పేడ, అపరిశుభ్రతలతో నిండియుండును. గ్రామప్రవేశము పెంటకుప్పలతో, బొమ్మనెముడు డొంకలతో ఘోరముగా అనుపించును. ఇవన్నీ తీసివేయబడి గ్రామపరిసరాలన్నీ ఫలవృక్షములతో, తోటలతో అందంగా అలరారుతూండాలి. అలాంటి జీవితి అవసరములు వృద్ధిపొందించినపుడే పల్లెజీవితాన్ని ఆకర్షణీయంగా జేస్తుంది. ప్రస్తుతం నిర్భాగ్యములైన పల్లెలను పుర్యోన్నతీకరణ పనులు చేపట్టవలెను. గ్రామాభివృద్ధి విధం